హైదరాబాద్ వార్త



# పర్మిట్‌రూం ఉన్నా.. రోడ్డుపైనే తిష్ట

**వైన్స్ ముందే మందుకొడుతున్న మందుబాబులు**

**పుట్‌పాత్, సర్వీస్ రోడ్లపైనే సిట్టింగ్**

**అటుగా వెళ్లాలంటే జంకుతున్న మహిళలు**

**పట్టించుకోని పోలీస్, ఎక్సైజ్ అధికారులు**



హైదరాబాద్, డిసెంబరు 26,ప్రభాతవార్త: నగరంలోని పలువైన్‌షాపుల ముందు మందుబాబులు బహిరంగ మద్యం సేవిస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారు. మద్యంషాపు ముందున్న సర్వీస్ రోడ్డుపైనే మందుబాబులు కూర్చుని మద్యం సేవిస్తున్నారు. సాయంత్రం అయిందంటే చాలు ప్రాంతాలన్నీ జాతర తలపిస్తున్నాయి. అడిగేవారు లేకపోవడంతో మద్యం ప్రియులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. వైన్‌షాపుల వెనుకనే సిట్టింగ్ కోసం స్థలం ఉన్నామద్యం సేవించేవారు అక్కడికి వెళ్లకుండా షాపుముందే వారి ద్విచక్రవాహనాలను పార్క్‌చేసి అక్కడే మద్యం తాగుతున్నారు. అయినా షాపుల నిర్వాహకులు పట్టించుకోకపోవడంతో రోజురోజుకూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారి సంఖ్య ఎక్కువవుతందని స్థానిక ప్రజలు అంటున్నారు. అది చాలదన్నట్లుగా సమీపంలోనే గోడలపక్కన మూత్రవిసర్జన చేస్తున్నారు. దీంతో ఆప్రాంత పరిసరాలు కంపు కొడుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. నగంలోని సికింద్రాబాద్,అంబర్‌పేట్,గోల్నాక, కాచిగూడ, దిల్‌షుక్‌నగర్ ప్రాంతాల్లో ఈపరిస్థితి ఎక్కువగా కనబడుతుంది. సాయంత్రం పూట మహిళలు అటువైపు రోడ్లపైకి రావాలంటే జంకుతున్నారు. పర్మిట్‌రూమ్‌కు స్థలం కేటాయించే నిర్వాహకులు వాహనాలకు మాత్రం పార్కింగ్ కేటాయించటంలేదు. దీంతో పార్కింగ్ ఎక్కడ చేయలో తెలియక రోడ్లపైనే వాహనాలను నిలిపివేస్తున్నారు. దీంతో వాహనదారులు రోడ్లకు ఇరువైపులా వాహనాలను నిలుపుతున్నారు. ఆదీకాక వైన్‌షాప్‌నకు చుట్టు ప్రక్కల ఉన్న దుకాణాల ఎదుట వాహనాలు నిలుపుతుండటంతో వ్యాపారాలు చేసుకోలేక పోతున్నామని పలు దుకాణాదారులు వాపోతున్నారు. వైన్స్ షాప్‌ముందు పార్కింగ్ క్రమబద్దీకరించేందుకు కనీసం మనిషిని కూడా పెట్టడం లేదు.

**నిబంధనలు గాలికి..**

ఎక్సైజ్ పాలసీ కొత్త నిబంధనల ప్రకారం వైన్స్‌లను ఉదయం 10గంటల నుండి రాత్రి 11గంటల వరకు మాత్రమే తెరిచి ఉంచాలి. ప్రతి వైన్స్‌లో రెండు సీసీకెమేరాలు ఏర్పాటు చేయాలి. బార్‌కోడింగ్ అమలు చేయాలి. ఇందుకోసం ఇంటర్నెట్ సౌకర్యంతో పాటు కంప్యూటర్ ప్రింటర్ తప్పనిసరిగా ఉండి మద్యం కొనుగోలు చేసిన వారికి కంప్యూటర్ బిల్లు తప్పని సరిగా ఇవ్వాలి. ప్రస్తుతం నగరంలో ఎక్కడా ఈ నిబంధనలు అమలు కావడం లేదు. గతంలో రాత్రి 10.30 గంటల వరకు తెరిచి ఉంచేలా అనుమతిం చారు. ఈసారి మరోఅరగంట పొడిగించి రాత్రి 11గంటల వరకు తెరిచి ఉంచేందుకు మినహాయింపు ఇచ్చారు. అయితే కొన్ని వైన్సుల్లో ముందువైపు మూసివేసి వెనకభాగం షటర్ల కిందినుండి మద్యం ఇస్తున్నారు. మరికొందరు టూవీలర్స్‌లో పెట్టుకొని మద్యం కోసం వచ్చేవారిని కనిపెడతూ వారికి అధిక ధరలకు అర్ధరాత్రివరకు అమ్ముతున్నారు. ఇక నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యాన్ని నిరోధించేందుకు బార్‌కోడ్ విధానం అమలు చేయాల్సి ఉంది. దీంతో (ఒక కాటన్‌బాక్స్‌లో) ఎన్ని బాటిల్స్ వచ్చాయి. ఎన్ని అమ్ముడు పోయాయనేది స్పష్టంగా తెలుస్తుంది. మద్యం కొన్న వారికి బార్‌కోడ్ నమోదు చేసి కంప్యూటర్ బిల్లు ఇస్తే ఎమ్మార్పీ ధర అమలయ్యే వీలుంది. ఎక్కువ ధర తీసుకోకుండా నిరోధించచ్చు. మరోవైపు ఎంత మద్యం విక్రయించారో ఎక్సైజ్ అధికారులకు ఎప్పటికప్పుడు తెలిసిపోతుంది.కొందరు మందుబాబులు మద్యం కొనుగోలు చేసి పర్మిట్‌రూమ్‌లలోకి వెళ్లకుండా బహిరంగ మద్యపానానికి పాల్పడుతున్నారు. చుట్టుప్రక్కల ఉన్న దుకాణాల ముందు కూర్చోని సేవిస్తున్నారు. దీంతో వారి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుందని స్థానికుల వాపోతున్నారు. రాత్రి అయితే చాలు మద్యం దుకాణాల ముందు నుండి వెళ్లాలంటే జంకుతున్నామని వాపోతున్నారు. వైన్‌షాప్ పరిసర ప్రాంతాలు రాత్రయితే అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## రాష్ట్రపతికి స్వాగతం పలికిన నగర మేయర్



సోమవారం నగరానికి వచ్చిన భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ఘనంగా బేగంపేట విమానాశ్రయంలో స్వాగత పలికారు

## ఐదు గంటలకు హాకీంపేట్ ఎయిర్‌ఫోర్స్‌కు స్టేషన్‌కున్న చేరుకున్న రాష్ట్రపతి

అల్వాల్, డిసెంబరు 26 ప్రభాతవార్త: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బొల్లారంలోని నిలయానికి సుమారు 6 గంటలకు చేరుకుంది. శ్రీశైలం నుంచి ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన హెలికాప్టర్‌లో హాకీంపేట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌కు 4.50 గంటలకు వచ్చారు. ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సీఎం కెసిఆర్‌తో పాటుగా మంత్రివర్గ సహచరులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అరగంట పాటు రాజకీయ ప్రముఖులు సీనియర్ ఉన్నతాధికారులను సీఎం రాష్ట్రపతికి పరిచయం చేశారు. అనంతరం వైమానిక స్థావరం నుంచి బొల్లారం చెక్‌పోస్ట్ మీదుగా రాష్ట్రపతి నిలయానికి చేరుకున్నారు.

**అంబులెన్స్ దారి మళ్లించిన పోలీసులు..** బొల్లారం చెక్‌పోస్ట్ వద్దకు రోగితో వచ్చిన అంబులెన్స్‌ను పోలీసు యంత్రాంగం దారి మళ్ళించారు. అల్వాల్ వైపు నుంచి హాకీంపేట్ వైపు అంబులెన్స్ వెళుతోంది. హాకీంపేట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి రాష్ట్రపతి నిలయానికి బయలు దేరిన సమయంలోనే అంబులెన్స్ వచ్చింది. చెక్‌పోస్ట్ నుంచి రిసాలాబజార్ వైపు అంబులెన్స్‌ను పంపించారు.

## మున్సిపల్ డంపింగ్‌యార్డులో ఫార్మా వ్యర్థాలకు నిప్పు

**పరిశీలించిన కమిషనర్ భోగీశ్వర్లు, కౌన్సిలర్ శంకర్‌నాయక్**



డంపింగ్‌యార్డులో కాలుతున్న ఫార్మా కంపెనీ వ్యర్థాలు

దుండిగల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ ఔటర్ రింగ్‌రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న డంపింగ్‌యార్డులో గుర్తు తెలియని వ్యక్తులు ఫార్మా కంపెనీకి చెందిన ప్లాస్టిక్ వ్యర్థాలను డంప్ చేసి నిప్పంటించారు. సిఎంఆర్‌గ్రూప్ స్క్రాప్‌వెండర్స్ సంస్థ అరబిందో పారిశ్రామిక సంస్థ నుండి టాబ్లెట్స్, రోల్స్, స్టిక్కర్స్ సేకరించి రాత్రివేళలో తీసుకువచ్చి డంప్ చేసి నిప్పటిస్తున్నారని, ఘాటైన వాసనలు, దట్టమైన పొగలు వెలువడడంతో తాండావాసులం ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు కమీషనర్ భోగీశ్వర్లు, కౌన్సిలర్ శంకర్‌నాయక్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో వారు సదరు డంపింగ్ యార్డును సందర్శించి తగలబడుతున్న ఫార్మా వ్యర్థాల ను పరిశీలించి అరబిందో ఫార్మాకి చెందినవిగా గుర్తించారు. కౌన్సిలర్ శంకర్‌నా యక్ మాట్లాడుతూ ఫార్మా వ్యర్థాలను అక్రమంగా మున్సిపల్ డంపింగ్‌యార్డులో డంప్ చేయడమే కాకుండా రాత్రివేళలో నిప్పటించి తాండావాసుల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న స్క్రాప్ సంస్థపై చర్యలు తీసుకోవాలని కమీషనర్‌ను కోరారు. స్పందించిన కమీషనర్ వ్యర్థాలను సేకరిస్తున్న సంస్థ, సహకరిస్తున్న వారిపై చర్యలు చేపడుతామని మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చూస్తామన్నారు. ఈవిషయం పిసిబి దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. రాత్రివేళలో డంప్ చేస్తున్నట్లు గమనిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని స్థానికులకు తెలిపారు.

## అత్తాపూర్‌లో నవవధువు ఆత్మహత్య



పుష్పాంజలి పాతచిత్రం

చార్మినార్, డిసెంబరు 26 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్‌లో ఓ నవ వధువు ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కిషన్‌బాగ్ ప్రాంతానికి చెందిన పుష్పాంజలి వివాహం (30) ఆగష్టు నెలలో అత్తాపూర్‌కు చెందిన కిరణ్ కుమార్‌తో జరిగింది. ఆమెజాన్ కంపెనీలో పని చేసిన కిరణ్ కుమార్ కొన్ని రోజుల నుంచి ఉద్యోగానికి వెళ్లటం లేదు. కిరణ్ కుమార్ ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటున్నాడు. తల్లి దండ్రులు లేకపోవటంతో పుష్పాంజలికి ఆమె అక్క వివాహం చేసింది. కాగా వివాహ సమయంలో పుష్పాంజలికి వాషింగ్ మిషన్ ఇస్తామని చెప్పి ఇంత వరకు ఇవ్వలేదు. ఈ విషయంలో భర్తతో పాటు అత్తింటి వారు పుష్పాంజిలిని వేధిస్తున్నారు. సోమవారం ఉదయం పుష్పాంజిలి సోదరుడు వాషింగ్ మిషన్ ఇచ్చి వెళ్లి పోయాడు. భర్త కిరణ్ కుమార్ ఉద్యోగం కోసం వెళ్లాడు. కాగా సోమవారం ఉదయం 11 గంటల సమయంలో పుష్పాంజలి ఇంట్లోని ఫ్యాన్ కొక్కెంకు చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పుష్పాంజిలి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. ఈ కేసును అత్తాపూర్ పోలీస్ స్టేషన్ సిఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ సేవ్యా నాయక్ దర్యాప్తు చేస్తున్నారు.

## మారేడ్‌పల్లిలో నేడు రేణుక ఎల్లమ్మ కల్యాణం

కంటోన్మెంట్, డిసెంబర్ 26 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం వెస్ట్ మారేడ్‌పల్లిలోని డబుల్‌బెడ్‌రూమ్ కాలనీ సమీపంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆర్గనైజర్లు జె.మల్లేశ్ యాదవ్, టి.రాజు, సుధాకర్ రెడ్డి, ఎస్.వెంకటేశ్‌లు ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ 1987లో స్థాపించని రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవ వేడుకలు ప్రతి ఏటా ఘనంగా జరిగేవి.కోవిడ్ కారణాలతో రెండు సంవత్సరాల నుంచి కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించలేకపోయామన్నారు. మంగళవారం కళ్యాణ మహోత్సవం బారీ ఎత్తున నిర్వహించడంతో పాటు దాదాపు 3 వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

## వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**పశ్చిమబెంగాల్ మాజీ మంత్రి క్రాంతి గంగూలి**




వికలాంగుల భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తున్న క్రాంతి గంగూలి

ధర్నాచౌక్, డిసెంబర్ 26, ప్రభాతవార్త: వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 2016 ను పటిష్టంగా అమలుచేయాలని పశ్చిమబెంగాల్ మాజీ విద్యాశాఖా మంత్రి క్రాంతి గంగూలి డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిధిగా హాజరై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించటం తగదన్నారు. పార్లమెంటులో ఆమోదించిన వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని ప్రభుత్వాలు తక్షణమే అమలుచేయాలని డిమాండ్ చేశారు. సమాజంలో వికలాంగులకు హక్కులు, అవకాశాలు సమానంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. దివ్యాంగులకు తక్షణమే ఇండ్లు మంజూరు చేయాలని, ప్రతి నెలా 5 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పోరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేస్తూ టాక్స్‌లలో రాయితీలు కల్పిస్తూ వికలాంగులకు మాత్రం పెన్షన్ పెంచటానికి నిధులు లేవని చెప్పటం శోచనీయమని విమర్శించారు. దేశంలో పౌష్టికాహార లోపం, గర్భిణీ స్త్రీలకు సరైన వైద్యం అందక పోవటం వల్లనే వికలాంగులుగా జన్మిస్తున్నారని, ఇది ప్రభుత్వ లోపమేనని ధ్వజమెత్తారు. ఢఎన్‌పీఆర్డీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరన్ మాట్లాడుతూ ఆసరా పెన్షన్ల మంజూరుకు ప్రభుత్వం విధించిన ఆదాయ పరిమితిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నియమిస్తున్న నామినేటెడ్ పోస్టులలో ఐదు శాతం వికలాంగులకు కేటాయించాలని, వికలాంగ బంధు ప్రవేశపెట్టాలని కోరారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు కే.వెంకట్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో కేంద్ర కమిటీ సభ్యురాలు సి.హెచ్.సాయమ్మ, ఉపాధ్యక్షురాలు ఝాన్సీ, మోహిన్, కార్యదర్శి ఎం.అడివయ్య, విద్యాసంస్థల అధినేత పటాన్ ఉమర్‌ఖాన్ పాల్గొన్నారు.

## ఓ ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో ఎగిసి పడ్డ మంటలు

**సకాలంలో మంటలు ఆర్పివేసిన మున్సిపల్ డిజాస్టర్ వెహికిల్**



మణికొండ మున్సిపల్ పరిధిలోని 18.వ,వార్డులో షార్ట్ సర్క్యూట్‌తో గాలిపోయిన ఇంటి దృశ్యం

నార్సింగి, డిసెంబర్ 26 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీలోని ఓ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ జరిగి పెద్ద ఎత్తున మంటలు ఎగిసి పడ్డాయి. దీంతో కుటుంబ సభ్యులంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బయటకు పరుగులు తీశారు. ఈ ప్రమాదం విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ కమీషనర్ తన సిబ్బందితో వెంటనే డిజాస్టర్ వెహికిల్‌ను సంఘటనా స్థలానికి పంపించారు. సిబ్బంది సకాలంలో ఆ ఇంటి వద్దకు వెళ్లి మంటలను ఆర్పివేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. కొన్ని ఎలక్ట్రికల్ వస్తువులు కాలిపోయినట్లు ఇంటి యజమాని స్వాతి పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు వేగంగా వచ్చి మా ఇంట్లో ఎగిసిపడ్డ మంటలు ఆర్పివేశారని తెలిపారు. అధికారులు స్పందించి మాకు నష్టపరిహారం ఇవ్వాలని స్వాతి కోరారు. ఈ సందర్భంగా కమీషనర్ ఫల్గుణ్ కుమార్ మాట్లాడుతూ మా మున్సిపల్ సిబ్బంది పనితీరు సంతృప్తిని కలిగించిందన్నారు. మున్సిపాలిటీలో ఎక్కడ అగ్ని ప్రమాదాలు జరిగినా వెంటనే మా దృష్టికి తీసుకురావాలని, వీలైనంత త్వరగా సంఘటనా స్థలానికి వచ్చి ప్రమాదా నివారణకు కృషి చేస్తామన్నారు. ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ సంపత్, జవాన్లు లక్ష్మణ్, సాజిద్‌లను కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఉత్సాహంగా సాగుతున్న జాతీయ జిమ్నాస్టిక్ పోటీలు

**మూడోరోజు ఆద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థులు**



విద్యార్థుల ప్రదర్శన

హైదరాబాద్, డిసెంబరు 26,ప్రభాతవార్త: సిబిఎస్ఈ నేషనల్ జిమ్నాస్టిక్ ఛాంపియన్‌షిప్‌పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. గాడియం గ్రౌండ్స్‌లో జరుగుతున్న ఈపోటీల్లో దేశంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు తమ అధ్బుతమైన నైపుణ్యాలను ప్రదర్శించారు. మూడోరోజైన సోమవారం అండర్ 17 కేటగిరీలో ప్రదర్శనలు జరిగాయి. అలాగే ఆర్టిస్టిక్ ,రిథమిక్ జిమ్నాస్టిక్స్ కేటగిరీల్లో గెలుపొందిన విజేతలకు ఆదాయపు పన్నుశాఖ జాయింటన కమిషనర్ ఎస్.సతియా, దావులూరి సుచేత్‌రావు మెడల్స్ సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా యువ ఛాంపియన్‌లను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం క్రీడల అభివృద్ధిపై ఎక్కువ దృష్టి సారిస్తుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో డైరెక్టర్ కీర్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖోఖో జాతీయ జట్టుకు ఎంపికైన లహరి



ఖోఖో జాతీయ జట్టుకు ఎంపికైన లహరి

కంటోన్మెంట్, డిసెంబర్ 26 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోయిన్‌పల్లిలోని సిఎం ఆర్ స్పోర్ట్స్ అకాడమీకి చెందిన సిఎంఆర్ పాఠశాల 8వ తరగతి చదువుతున్న లహరి ఖోఖో జాతీయ బాలికల జట్టులో ఎంపికైంది. ఇటీవల బోయిన్‌పల్లి ప్లేగ్రౌండ్‌లో తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు జరిగాయి. ఆ పోటీ ల్లో లహరి అత్యుత్తమ ప్రతిభకనబర్చింది. బెంగాల్‌లో జరగనున్న జాతీయ ఖోఖో పోటీలకు ఎంపిక కావడంతో పాఠశాల డైరెక్టర్ ఎస్.కె.రెడ్డి, ప్రిన్సిపాల్ నాగేశ్వరి, స్పోర్ట్ అకాడమీ కోచ్‌లు సుధీర్, దాస్,ప్రసాద్,శ్రీధర్, మహేందర్‌లు అభినందించారు.

## దేశంలో నిజమైన ప్రజాస్వామ్యం కోసం ఉద్యమించాలి

**పి.ప్రేమ్‌పావని పిలుపు**



అరుణ పతాకాన్ని అవిష్కరిస్తున్న పి.ప్రేమ్‌పావని, చిత్రంలో అజీజ్‌పాషా, వి.ఎస్.బోస్, ఇ.టి.నర్సింహా తదితరులు

సైఫాబాద్, డిసెంబరు 26 ప్రభాతవార్త: దేశంలో సమానత్వం, నిజమైన ప్రజాస్వామ్యం కోసం ఉద్యమించాలని సిపిఐ సీనియర్ నాయకురాలు పి.ప్రేమ్ పావని పిలుపునిచ్చారు. తమ హక్కుల సాధన కోసం కార్మికులు, రైతులు, మహిళలు, విద్యార్థి, యువజనులు ఐక్యమై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 98వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం హిమాయత్‌నగర్‌లోని సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని ఆమె అవిష్కరించి మాట్లాడారు. దేశంలో రోజురోజుకు విజృంభిస్తున్న ఫాసిస్టు శక్తులను ఎదుర్కొనడానికి కమ్యూనిజాన్ని పునర్:నిర్మించడం తక్షణ అవసరమన్నారు. ఆర్ఎస్ఎస్, బిజెపి లాంటి క్రూరమైన మితవాద రాజకీయ శక్తుల పెరుగుదల దేశానికి ప్రమాదకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, ఇ.టి.నర్సింహా, జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్.ఛాయాదేవి, స్టాలిన్, ప్రముఖ సంఘ సంస్కర్త, వామపక్షవాది మోటూరి కృష్ణప్రసాద్, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శులు ఎం.నర్సింహా, బి.వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. అనంతరం వందలాది మంది కార్యకర్తలు భారీ ఎర్ర జెండాలను చేబూని నినాదాలు చేస్తూ మగ్ధూం భవన్ వరకు ప్రదర్శన నిర్వహించారు.

# పుస్తకం ఒక మంచి నేస్తం

**హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌ను సందర్శించిన హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ**



బుక్ ఫెయిర్‌నుద్దేసించి ప్రసంగిస్తున్న బండారు దత్తాత్రేయ, చిత్రంలో గౌరీశంకర్

ధర్నాచౌక్, డిసెంబర్ 26, ప్రభాతవార్త: మనిషికి పుస్తకం ఒక మంచి నేస్తమని, ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవటం అలవాటు చేసుకోవాలని హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సూచించారు. సోమవారం ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌ను ఆయన సందర్శించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ తరఫున ప్రతి సంవ త్సరం పుస్తకాల మేళా నిర్వహించటం అభినందనీయమని అధ్యక్షులు గౌరీశంకర్‌ను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ పుస్తకాలు కొనుక్కుని చదువుకోవాలని, అప్పుడే పుస్తకాలకు విలువ ఉంటుందని అన్నారు. శరీరానికి ఆహారం ఎలాగో మేదడుకు మేత పు స్తక పఠనమని, అద్వానీ వంటి మేధావులు ఎప్పుడూ పుస్త కాలు చదువుతూ ఉంటారని పేర్కొన్నారు. నేడు సమాజంలో యువత ఆత్మహత్యలు ఎక్కువ అయ్యాయని, దానికి కారణం మానసిక పరిపక్వత లేకపోవటమేనని అన్నారు. పుస్తకాలు సందేశాత్మకంగా ఉండాలని, పుస్తకాలు చదివితే సమాజ సేవ చేయాలనే భావన కలగాలని అన్నారు. భారత దేశం ఆధ్యాత్మిక దేశమని, రామాయణ, మహాభారతాలను పఠించి, ఆచరణ చేయాలి కానీ విస్మరించకూడదని సూచించారు. గ్రంధాలయాలు చాలా అవసరమని, టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక రంగాలలో నిర్మాణాత్మకంగా ముందుకు పోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ స్టాల్, ప్రభుత్వ స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ కార్పోరేటర్ రచనశ్రీ, బుక్‌ఫెయిర్ అధ్యక్షులు జూలూరి గౌరీశంకర్, ఉపాధ్యక్షులు కోయ చంద్రమోహన్ పాల్గొన్నారు.

## వేంకటేశ్వరతత్వాన్ని ఎంత ప్రచారం చేస్తే.. అంత శుభం కలుగుతుంది

**పద్మశ్రీ డాక్టర్ శోభారాజు**



పురస్కారాలు ప్రదానం చేస్తున్న తెలంగాణ బీసీ సంక్షేమ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, పద్మశ్రీ డాక్టర్ శోభారాజు తదితరులు

చిక్కడపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త: కలియుత ప్రత్యక్షదైవం వేంకటేశ్వరతత్వాన్ని ఎంత ప్రచారం చేస్తే అంత శుభం కలుగుతుందని అన్నమయ్య పదకోకిల, ప్రముఖ గాయనీ, అన్నమాచార్య భవానా వాహిని అధినేత్రి పద్మశ్రీ డాక్టర్ శోభారాజు అన్నారు. సోమవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో విజన్‌ట్రస్ట్ నిర్వహణలో 'విజన్ భక్తి' అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బహుమతి ప్రదానోత్సవ సభలో ఆమె మాట్లాడుతూ గోవిందనామాలపై పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పోటీల్లో పాల్గొన్నవారంతా తమ ప్రతిభను చక్కగా ప్రదర్శించారన్నారు. భారతీయతలోని సమభావనల వ్యాప్తికి కళలు సాధనాలు అని తెలంగాణ బీసీ సంక్షేమ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం అన్నారు. ఆరోగ్యకరమైన పోటీలు నైపుణ్యం పెంచుతాయని, భక్తిపరమైన పాటలలో పోటీలు నిర్వహించి నిర్వాహకులు ఉత్తమ సంప్రదాయం ఆరంభించిందని అభినందించారు. ఆధ్యాత్మికవేత్త డాక్టర్ అనంతలక్ష్మి మాట్లాడుతూ భక్తిమార్గంలో సంగీత ఒక మాధ్యమం అని వివరించారు. శైలజాసుమన్, త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి, గీతాలక్ష్మి, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గోవింద నామాలు, అన్నమయ్య కీర్తనలు అదివో అల్లదివో పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రత్యేక బహుమతులు అందించి గౌరవించారు.

## అనుమానాస్పద స్థితిలో ఆటో డ్రైవర్ మృతి

చార్మినార్,డిసెంబరు 26 ప్రభాతవార్త : అనుమానస్పద స్థితిలో ఓ ఆటో డ్రైవర్ మృతి చెందిన సంఘటన బహదూర్‌పుర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఇన్‌స్పెక్టర్ సుధాకర్ కథనం ప్రకారం.. పాతబస్తీ ప్రిన్స్‌కాలనీకి చెందిన అజీజ్ ఖాన్ (32) వృత్తి రీత్యా ఆటో డ్రైవర్. కాగా బంధువు చనిపోవటంతో ఆదివారం బంధువుల ఇంటికి వెళ్లిన అజీజ్‌ఖాన్ తిరిగి రాత్రి ఇంటికి చేరుకున్నాడు.సోమవారం ఉదయం అజీజ్‌ఖాన్ నిద్ర నుంచి లేవక పోవటంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు దగ్గరికి వచ్చి చూడగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అజీజ్ ఖాన్ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు.పోస్టుమార్టం రిపోర్టు వచ్చిన తర్వాత అజీజ్ ఖాన్ చని పోవటానికి గల కారణాలు తెలుస్తాయని ఇన్‌స్పెక్టర్ సుధాకర్ తెలిపారు. ఈ కేసును బహదూర్‌పుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**దుండిగల్,** డిసెంబర్ 26 ప్రభాతవార్త : విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, సబ్‌స్టేషన్ నిర్వాహణలో భాగంగా 33/11కెవి సబ్‌స్టేషన్, 33/11కెవి బహాదూర్‌పల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సురేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కోన్నారు. ఆర్‌జికె సబ్‌స్టేషన్ పరిధిలోని రాజీవ్‌గృహకల్ప, సూరారం ప్రాంతాలలో మధ్యాహ్నం 1గంల నుండి సాయంత్రం 5గంల వరకు బహాదూర్‌పల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని ఇందిరమ్మకాలనీ, లక్ష్మీనగర్, విశ్వకర్మకాలనీ, బహాదూర్‌పల్లి, ఐడిఏ బహాదూర్‌పల్లి ప్రాంతాలలో ఉదయం 10గంల నుండి మధ్యాహ్నం 2గంల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కోన్నారు. సమస్యను గుర్తించి వినియోగదారులు తమతో సహకరించాలని ఏఈ సురేందర్‌రెడ్డి కోరారు.

**జీడిమెట్ల..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి బహదూర్‌పల్లి సబ్‌స్టేషన్ మరమ్మత్తుల కారణంగా మంగళవారం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని షాపూర్‌నగర్ ఏడీఈ అమృతరావు పత్రికా ప్రకటనలో తెలిపారు. లక్ష్మీనగర్, విశ్వకర్మకాలనీ, సురారం గ్రామం, సూరారం చౌరస్తా, సూరారం ఇండస్ట్రియల్ ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నాం 2గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. అదే విధంగా ఆర్‌జీకె సూరారం సబ్‌స్టేషన్ మరమ్మత్తుల కారణంగా మంగళవారం సబ్‌స్టేషన్ పరిధిలోని రాజీవ్‌గృహకల్ప, ఓం జెండా, సంతోష్‌నగర్, కృషి కాలనీ, మరాఠబస్తీ తదితర ప్రాంతాలలో మధ్యాహ్నాం 1గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ ఉండదని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ అధికారులు పత్రికా ప్రకటనలో తెలిపారు.

**నిజాంపేట్..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి వికాస్ సబ్‌స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించుటకై మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ పత్రికా ప్రకటనలో తెలిపారు. 11కేవీ వికాస్ ఫీడర్, కోకకోలా ఫీడర్, అపర్ణా ఫీడర్ పరిధిలోని వికాస్ పాఠశాల, కోకకోలా, అపర్ణ ఇండస్ట్రియల్ ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నాం 2గంటల వరకు విద్యుత్ ఉండదని, కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ తెలిపారు.

# తెలుగు చిత్రపరిశ్రమలో లఘుచిత్రాల పాత్ర కీలకం

## సినీనటుడు రాజేంద్రప్రసాద్

నాంపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విరివిగా పెరిగిపోతుండడంతో ఏ ఒక్కరూ ఒకే విషయంపై ఎక్కువ సమయం కేటాయించలేని స్థితిలోనే ఉన్నారని, అలాగే చలనచిత్ర పరిశ్రమలో లఘు చిత్రాలు ఎంతో ప్రాధాన్యత, ప్రేక్షకులకు విశేష అభిరుచి, స్పందనతో కీలకపాత్ర పోషిస్తున్నాయని ప్రముఖ సినీనటుడు రాజేంద్రప్రసాద్ అన్నారు. లఘుచిత్ర దర్శక నిర్మాతలు సమాజాన్ని చైతన్యపరిచే సందేశాత్మక చిత్రాలను తీయాలని సూచించారు. కళారాజ్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యంలో తెలుగు లఘుచిత్రాల అవార్డుల కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన రాజేంద్రప్రసాద్, ప్రముఖ సంగీత దర్శకుడు చంద్రబోస్, విశిష్ట అతిథులు మర్రి శ్రీనివాస్, సందీప్‌కుమార్ మక్తాల, శ్రీనివాసరావు, ప్రవీణ్‌కుమార్ మాచవరం, మామిడి గౌరీశంకర్ తదితరులతో కలిసి పలువురు ఉత్తమ లఘుచిత్రాలకు, చిత్ర దర్శక, నిర్మాతలకు అవార్డులను ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.

# బుక్‌ఫెయిర్‌లో పుస్తకాల ఆవిష్కరణ

ధర్నాచౌక్, డిసెంబర్ 26, ప్రభాతవార్త: ఎన్టీఆర్ స్టేడియంలో కొనసాగుతున్న హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌లో సోమవారం పలు పుస్తకాలను ఆవిష్కరించారు. ముందుగా జేఎస్ అరవింద్ రచించిన సెవెన్ స్టెప్స్ టు లెర్న్ ఈజీ ఇంగ్లీష్ పుస్తకాన్ని బుక్‌ఫెయిర్ అధ్యక్షులు జూలూరి గౌరీ శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంగ్లీష్ భాష అంటే మనలో చాలా మందికి ఒక విధమైన భయం ఉంటుందని, కానీ ప్రయత్నిస్తే ఇంగ్లీష్ కూడా చాలా తేలికగా నేర్చుకోవచ్చునని అన్నారు. ఇంగ్లీష్ నేర్చుకోవటానికి ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగ పడుతుందని, ఈ పుస్తకాన్ని ప్రతి పాఠశాలకు చేరే విధంగా ప్రయత్నించాలని సూచించారు. అనంతరం డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ వెల్దండి శ్రీధర్ సంపాదకత్వంలో ప్రచురించిన నెనరు తెలంగాణ కథ 2021 పుస్తకాన్ని ప్రముఖ కథకులు తుమ్మేటి రఘోత్తమరెడ్డి ఆవిష్కరించారు. బుక్‌ఫెయిర్‌లోని అలిశెట్టి ప్రభాకర్ వేదికపై సోమవారం సాయంత్రం జరిగిన ఈ ఆవిష్కరణ సభలో రఘోత్తమరెడ్డి మాట్లాడుతూ శ్రీధర్ తన రచనల ద్వారా తెలంగాణ మట్టి వాసనలు ఎలా ఉంటాయో తెలియచేశారని అన్నారు. శ్రీధర్ రచనలు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కథకులు సమ్మెట ఉమాదేవి పుస్తక పరిచయం చేయగా అధ్యక్షులు జూలూరి గౌరీ శంకర్, కవులు డాక్టర్ యాకుబ్, డాక్టర్ గడ్డం మోహన్‌రావు, కలువ మల్లయ్య, పెద్దింటి అశోక్ కుమార్‌లు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి కోసం కెసిఆర్ ప్రభుత్వం కృషి



వంజరి సంఘం నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, డిసెంబర్ 26 ప్రభాతవార్త: తార్నాకలోని వంజరి సంఘం భవన్‌లో తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కేలండర్‌ను నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల వారి సంక్షేమం, అభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వంజరి సంఘం నాయకులు మాట్లాడుతూ వంజరి సంఘం భవనం కోసం ఉప్పల్ భగాయత్‌లో ఎకరం భూమిని కేటాయించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం అధ్యక్షులు కె.నరేందర్, ప్రధాన కార్యదర్శి కె. వెంకటేషం, కోషాదికారి కె. అమరేందర్, సాల్వేరు ముత్తయ్య, కె.సురేందర్, కె. రామ్‌జీ, బి.ఆంజనేయులు, ఎ.విజయ్‌కుమార్(బాబా), పి.వెంకటేషం, ఎస్.అర్జున్, మాస్టర్ శ్రీనివాస్, పి.వెంకటేశంతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రాజ్‌పుత్‌లు అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించాలి



డైరెక్టర్ రజినీ రాస పుత్రను సన్మానిస్తున్న దృశ్యం

చార్మినార్, డిసెంబరు 26 ప్రభాతవార్త : రాజ్‌పుత్‌లు అన్ని రంగాలలోను మరింత అభివృద్ధి సాధించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆం ధ్రప్రదేశ్ బిసి బొందిలి వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రజినీ రాసపుత్ర అన్నారు. నగరంలో జరిగిన కార్యక్రమంలో పాతబస్తీ పురానాపూల్‌కు చెందిన రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు టి.రంజిత్ సింగ్ ఆధ్వర్యంలో సోమవారం రాజ్‌పుత్ సంఘం ప్రతినిధులు సుఖ్‌రాజ్ సింగ్,గజేందర్ సింగ్ చౌహాన్,రఘునందన్ పటేల్ కలిసి డైరెక్టర్ రజినీ రసపుత్రను సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్‌పుత్‌లు అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించవలసి ఉందని తెలిపారు.పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదిగి సమాజ సేవ చేయాలి



ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తాడేపల్లి వెంకటేశం గుప్త, నాళ్ళ శ్రీనివాస్‌గుప్త, పచ్చిపులుసు శ్రీరామచంద్రమూర్తి

సరూర్‌నగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త: ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని రంగారెడ్డి జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు తాడేపల్లి వెంకటేశం గుప్త పి లుపు నిచ్చారు. నగర శివార్లలోని బడంగ్‌పేట్ జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రచురించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు నాళ్ళ శ్రీనివాస్ గుప్త అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సంఘటితంగా ఉండి అన్ని రంగాల్లో రాణించి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పచ్చిపులుసు శ్రీరామచంద్రమూర్తి, కోశాధికారి ఇరువెంటి సురేష్‌గుప్త, కార్యనిర్వాహక కార్యదర్శి అన్నారం సురేష్ కుమార్ గుప్త, మాజీ అధ్యక్షుడు తేరేటిపల్లి శ్రీనివాస్‌గుప్త, బడంగ్‌పేట్ నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తనుపునూరి శ్రీనివాస్‌గుప్త, మీర్ పేట్, జల్‌పల్లి, నాదర్‌గుల్ సంఘాల అధ్యక్షులు విట్టా శ్రీని వాస్ గుప్త, ఆకుల చం ద్రప్రకాష్‌గుప్త, వంగాల ఓంకారం గుప్త, యువజన, మహిళా సంఘాల సభ్యులు, ఆర్యవైశ్య కుటుంబీకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు ప్రధానం



డా.జె.బి.రాజుకు మొమెంటోను అందజేస్తున్న దళిత నాయకులు

పేట్‌బషీరాబాద్, డిసెంబర్ 26 ప్రభాతవార్త: న్యూ ఢిల్లీలో జరిగిన నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ దళిత్ రైటర్స్ కాన్ఫరెన్స్‌లో సోమవారం నేషనల్ చైర్మన్ రాష్ట్రీయ దళిత సేన (ఐఏఎస్)రిటైర్డ్ డా.జె.బి.రాజుకు భారతీయ దళిత సాహిత్య అకాడమి డా.బి.ఆర్.అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డును ప్రధానం చేశారు.ఈ సందర్భంగా డా.జె.బి.రాజును ఆల్ ఇండియా రాష్ట్ర దళిత సేన నేషనల్ అధ్యక్షుడు అవిజె జేమ్స్ జనరల్ సెక్రెటరీ బాలరాజు, ట్రెజరర్ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.

# మల్లాపూర్‌లో వాల్వ్ పగిలి.. వృధాగాపోతున్న గ్యాలన్ల కొలది మంచినీరు

నాచారం, డిసెంబర్ 26 ప్రభాతవార్త: మల్లాపూర్‌లోని జలమండలి కార్యాలయవ వద్ద గత కొన్ని రోజులుగా మంచినిటీ వాల్వ్ పగిలి పోవడంతో గ్యాలన్ల కొలది మంచి నీరు వృదా పోతుంది. ఈ ఘటన సాక్ష్యాతు జలమండలి కార్యాలయం వద్ద నే జరుగడంతో అధికారుల పనితీరుపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. అధికారులు, సిబ్బంది కళ్లెదుటె గ్యాలన్‌ల కొలది నీరు రోడ్డు పాలౌతున్నా తమకేమి పట్టనట్లు వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు గుప్పుమంటున్నాయి. ఈ విషయంపై నాచారం జలమండలి మేనేజర్‌ను సందీప్‌ను వివరణ కోరగా ఈ సమస్య తమకు తెలుసునని మరమ్మతులు చేపట్టడానికి 10 రోజులు పడుతుందని చెప్పడం గమనార్హం.

# రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలికిన సిఎం కెసిఆర్, నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి



తార్నాక, డిసెంబర్ 26 ప్రభాతవార్త: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు సీఎం కేసీఆర్, నగర డిప్యూటీల మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి సోమవారం సాయంత్రం ఘన స్వాగతం పలికారు. హకీంపేట్ విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతి ముర్ముకు పుష్పగుచ్చాన్ని అందించి సాదరంగా స్వాగతం పలికారు.

# ప్రాచీన శాస్త్రీయ సంప్రదాయ కళలను రక్షించుకోవాలి

## ఏపి పూర్వ ప్రధాన కార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం



శ్యామసుందరం దంపతులకు కళాపీఠం వార్షిక పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న ఎల్.వి.ప్రసాద్, కె.రంగనాయకి, ఆచార్యులు

రవీంద్రభారతి, డిసెంబరు 26 ప్రభాతవార్త : మన యావత్ జాతిసంపదైన ప్రాచీన శాస్త్రీయ, సంప్రదాయ కళలను రక్షించుకొంటూ ఆయా కళాకారులను ఆదరిస్తూ ప్రోత్స హించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం అన్నారు. గురువులు తమ శిష్యులకు శాస్త్రీయ లలిత సంగీత కళలు, ఆధ్యాత్మికతపై సంపూర్ణ అవగాహన కల్పించాలని, పాశ్చాత్య సంస్కృతిని విడనాడి మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు. తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కృష్ణమాచార్య కళాపీఠం విజయవాడ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సంస్థ 20వ వార్షికోత్స వాలను పురస్కరించుకొని కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారగ్రహీత ప్రసిద్ధ వైణిక విద్యాంసుడు అయ్యగారి శ్యామసుందరం దంపతులను ఘనంగా సత్కరించి కళాపీఠం వార్షిక పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం కళాపీఠం అధ్యక్షులు కె.రంగనాయకి, కార్యదర్శి ఎన్.సిహెచ్.బి.ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# అందరివాడు వంగవీటి మోహన్‌రంగా మాధవరం కాంతారావు



వంగవీటికి నివాళులు అర్పిస్తున్న కాంతారావు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 26, ప్రభాతవార్త : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన స్వర్గీయ వంగవీటి మోహనరంగారావు 34వ వర్థంతి సందర్భంగా సోమవారం కూకట్‌పల్లి కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో విశేష అతిథిగా హాజరైన కూకట్‌పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు వంగవీటి చిత్రపటానికి పలూమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంతారావు మాట్లాడుతూ అణగారిన వర్గాలను అక్కున చేర్చుకుని వారికి భరోసానిచ్చి జనం మెచ్చిన జననేత వంగవీటి మోహన్‌రంగారావు అని, ఒక నగరంపై జరిగిన ఆధిపత్య పోరాటం తదనంతరం రాష్ట్ర రాజకీయాలపై విపరీతంగా ప్రభావం చూపిందని ఆయనో వ్యక్తిగా కాకుండా ఓ వ్యవస్థగా మారి అణగారిన వర్గాల గొంతుగా మారారన్నారు. వ్యవస్థలో చైతన్యం తీసుకువచ్చి తిరుగుబాటు చేశారని ఆయన ఈ నేలను విడిచిపెట్టి మూడు దశాబ్దాలు గడిచినా ఆయన మనకందించిన పోరాట స్ఫూర్తి ఇంకా రగులుతూనే ఉందని ఇప్పటికీ ఏతోఒక సందర్భంలో ఆయన పేరు వినపడుతూనే ఉంటుందని కాపుకుల నాయకుడిగా ముద్రపడినా ఆయన అందరివాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కాపు సంఘం కమిటీ సభ్యులు, బిజెపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుమతులు లేని అక్రమ కట్టడాలను కూల్చివేయాలి : సత్యంశ్రీరంగం



నాలాను సందర్శిస్తున్న సత్యంశ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 26, ప్రభాతవార్త : అధికార పార్టీ నాయకులు, అధికారులు అండతో నిర్మిస్తున్న అనుమతులేని అక్రమ కట్టడాలను కూల్చివేయాలని, బాలానగర్‌లో నాలా కబ్జాను పూర్తిస్థాయిలో అరికట్టాలని డా.సత్యంశ్రీరంగం డిమాండ్ చేశారు. సోమవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ గుడ్డిచేను పట్టా భూముల పేరుతో నాలా పెద్ద ఎత్తున కబ్జాకు గురవుతున్న ప్రాంతాన్ని టిపిసిసి సభ్యులు డా.సత్యంశ్రీరంగం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలానగర్‌లో వర్షాకాలంలో వచ్చిన వర్షాలకు కళ్యాణ్‌నగర్, చెరబండరాజు కాలనీ పూర్తిగా మునిగిపోయాయని, ఇప్పుడు గడ్డిచేను లో పట్టా భూమి పేరుతో పెద్దఎత్తున నాలా కబ్జాచేస్తూ పూడ్చి వేస్తున్నారని ఇది గనుక ఆపకపోతే భవిష్యత్తులో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పెద్దలు స్థానిక ప్రజా ప్రతినిధుల అండతో నాళాలు కబ్జాచేస్తున్న ఎటువంటి అనుమతులు లేకున్నా హెచ్‌ఎండిఏ అనుమతులు గాని, మున్సిపల్ అనుమతులు గానీ లేకుండా3 కడుతున్న రూముల్ని కాంపౌండ్‌లని వెంటనే కూలగొట్టాలని డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గం అధికార పార్టీ నాయకుల అండతో బాలానగర్ నాళాలో 20 అడుగుల మేర డిస్‌మెటల్ నింపి ప్లాట్లు చేసి అమ్ముతుంటే హెచ్ఎండిఏ అధికారులు, మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారని, మొద్దు నిద్రపోతునా న్రరా అని ప్రశ్నించారు. ఈ ప్లాట్లు కొనుక్కున్న వాళ్ళు ఎలా ఇక్కడ ఇల్లు కట్టుకుంటారని అదే విధంగా కా ంగ్రెస్ పార్టీ హయాంలో ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే ఈ ప్రాంతంలో అనేక వేల మంది ఉన్న మధ్య తరగతి ప్రజలకు ఒక్క పార్కు గానీ, ఒక ఆట స్థలంగానీ లేదని ఈ భూమిని ప్రభుత్వం తీసుకొని దీనిని ఆటస్థలంగా అభివృద్ధి చేయాలని శ్రీరంగం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పుష్పారెడ్డి, మధుమోహన్, క్రిష్ణారాజ్‌పుత్, జె.శివ, గజానంద్ శేఖర్, భరత్ పాల్గొన్నారు.

# అబ్బుర పరిచిన గంగోత్సవ్

## హైదరాబాదీ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలిసేలా ప్రతిభింబించిన షాం-ఎ-జషన్



కుత్బుల్లాపూర్, డిసెంబరు 26 ప్రభాతవార్త : సంస్కృతి సంప్రదాయాలకు దశాబ్దాలుగా పేరుగడించిన హైదరబాదీ భాగ్యనగర ప్రతిభను ఇనుమడించేందుకు విద్యార్థిదశనుండే తీర్చిదిద్దాలని గ్లోబల్ ఫేస్‌ఆఫ్ హైదరాబాద్ థియోటర్‌గా పేరుగాంచిన పద్మశ్రీ మహ్మద్ ఆలీభేగ్ అన్నారు. గ్యాంజెస్ వ్యాలీ వదవ వసంతం సందర్భంగా నిర్వహించిన హైదరబాదీ ప్రత్యేక సాంస్కృతిక, విజ్ఞాన, వినోద కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుపర్ణమహ్రోత్ర వైస్ ప్రిన్సిపల్ సినిమోల్, హెడ్‌మిస్ట్రిస్ శివాని, ఈవెంట్ కోఆర్డినేటర్ చైతన్యల ఆధ్వర్యంలో వార్శికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొండపల్లి బొమ్మల నాట్యం, అభినయం, భరతనాట్యం, మోహిని అట్టం, కూచిపూడి, కథక్, మణిపురి, కథాకళి, పేరిణి, ఒడిస్సీ భారతీయ నృత్యాలను అర్భుతంగా విద్యార్థులు నిర్వహించారు.అద్భుతం, శాంతం, శృంగారం, భయానకం, వీరత్వం,రౌద్రం, హాస్యం, భీభత్సం, కరుణ వంటి నవరసాలను ప్రదర్శించారు. భాగ్యనగర ప్రతిభను చాటే చిచ్లంసే గోల్కొండతక్ ఖులీ కుతుబ్‌షా భాగమతిల ప్రేమకథలు, హైదరబాద్ కి ఆన్ బాన్ ఔర్ షాన్, హైదరబాద్ ప్రసిద్ధిని చాటే చార్మినార్ నృత్యప్రదర్శన, మెహఫిల్‌మే తర్రీఫ్ రఖియో,గోల్కొండమే నజర్‌బంద్, గొల్కొండ కోటలో ఖైదీగా వున్న రామదాసు కథ, ఏక్తాకే లియోజంగ్ ప్రదర్శనలను విద్యార్థులు నిర్వహించారు. పేరిణి, సింఫోనిక్ నృత్యాలు ఆలరించాయి. బెంగాళీ, భాగ్రా, లంబాడీ, సర్భా, పుఫీ నృత్యాలు, తెలంగాణ ప్రసిద్ద బోనాలు ఉత్సవాలు ఆకట్టుకున్నాయి.ఈసందర్భంగా గ్యాంజియన్స్ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో కనబర్చిన ప్రతిభను గుర్చి ప్రిన్సిపల్ సువర్ణ మహ్రోత్ర వివరించారు. అనంతరం అతిథిలు మాట్లాడుతూ పాఠశాల అభ్యున్నతిలో యాజమాన్యం, సిబ్బంది అంకిత భావాన్ని అభినందించారు.

## విద్యార్థులు చదువు, క్రీడల్లో అభివృద్ధి చెందాలి : గోపాల్ రెడ్డి

కంటోన్మెంట్,డిసెంబర్ 26 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నారాయణ స్కూల్స్ డిజిఎం గోపాల్ రెడ్డి తెలిపారు. నారాయణ స్కూల్ ఆధ్వర్యంలో సోమవారం మారేడ్‌పల్లిలోని జిహెచ్ఎంసి ప్లే గ్రౌండ్‌లో నిర్వహించిన స్పోర్ట్స్ అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం ఉంటుందన్నారు. చదువుతో పాటు క్రీడలను ప్రోత్స హించడంలో పాఠశాల యాజమాన్యాలు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోన్ ఏజీఎం పురుషోత్తం రెడ్డిలతో పాటు సికింద్రాబాద్, మారేడ్‌పల్లి, అల్వాల్, మల్కాజిగిరి విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# రాంబాగ్‌లో ముగిసిన కుస్తీ పోటీలు



కుస్తీ పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం

చార్మినార్, డిసెంబరు 26 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ రామ్ బాగ్‌లో మూడు రోజులు పాటు జరిగిన సర్దార్ వల్లభాయి పటేల్ కుస్తీ పోటీలు ఆదివారం రాత్రితో ముగిసాయి.కుస్తీ పోటీలలో విజేతలుగా నిలిచి టైటిల్ సాధించిన జి.అమర్‌నాథ్, బాల కేరి హర్షవర్ధన్,మహిళా కేసరి ఎం.అనూష,బాల మహిళా కేసరి ఎన్.పూజలు గెలుపొందారు. సర్దార్ వల్లభాయి పటేల్ కేసరి అధ్యక్షులు నారగూడెం మల్లారెడ్డి కొముర‌య్య, వై.శ్రీధర్, సాభాద విజయ్ కుమార్ రాజు పహిల్వాన్‌లు కలిసి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. కాగా 23 నుంచి 25వ తేదీ వరకు రాంబాగ్‌లో కుస్తీ పోటీలు జరిగాయి.


**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)**
**1st Floor, Triveni Complex, Abids, Hyderabad 500001**

**Case No: OA. 64/2022**

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

INDIAN BANK
VS
M/s. FF GLASS WORKS And Another
To,
1) M/s. FF Glass Works, Rep. by its Prop. Feroz Ahmed Pasha, Age Major, Occ.: Business M.No.2-5-16/1/A, Block S, No.3, Saara Homes, Rajendranagar, Hyderabad.
&
R/o H.No.9-3-58/A/39/A, Ahmed Colony, MD Lane, Toli Chowki, Hyderabad.
2) Mr. Mohammed Rahmath Pasha S/o Lal Mohammed, Age 57 years, Occ.: Business. M.No.2-5-16/1/A, Block S, No.3, Saara Homes,,Rajendranagar, Hyderabad.

**SUMMONS / SUBSTITUTED SERVICE BY WAY OF PAPER PUBLICATION**

WHEREAS, OA/64/2022 was listed before Hon'ble Presiding Officer/Registrar on **05/09/2022. (Date of Filing/Last date of Hearing).**
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs. 2,03,32,544.58 (Rupees Two Crore Three Lakhs Thirty Two Thousand Five Hundred Forty four and Fifty Eight Paisa only).**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy there of furnished to the applicant and to appear before **Presiding Officer on 06/03/2023 at 10:30A.M** falling which the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of this Tribunal on this date 20-12-2022.

**Signature of the Officer Authorised to issue Summons**



**IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE MEDCHAL- MALKAJGIRI DISTRICT:: AT MALKAJGIRI**
**O.S. NO. 2047 Of 2022**

Between:
**Smt. Puntikura Kalpana and Ors** ...**Plaintiff**
AND
1. The Tahsildar, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District
**2. All concerned** ...**Defendents**
To,
All Concerned

**NOTICE**

Please take notice that, the Plaintiffs, Smt. Puntikura Kalpana & Ors. have filed a suit bearing O.S. No. 2047 of 2022 on the file of the Hon'ble I Addl. Junior Civil Judge Cum V AMM R.R. Dist. At L.B.Nagar, to declare them as the Legal Heirs of Late Smt YadaLakshmi @ Lakshmamma.
Please take notice that the said matter is posted to 18-01-2023 for appearance and counter, of any interested parties and they are hereby directed to appear either in person or through counsel along with related documents, if any, at 10.30 A.M before the Hon'ble I Additional Junior Civil Judge, R.R. Dist. At L.B. Nagar on 18-01-2023, failing which the matter will be heard and decided ex-parte.

**SCHEDULE OF PROPERTY**

All that the non-assessed house on plot no.42, Northern Part, Phase-II, in Sy.Nos.107, 113 and 114/1, admeasuring 100 Sq.Yards or 83.6 Sq Mtrs, North: Plot No.43, South: Plot No.42 (Southern part) East: Neighbours' LandWest : 25' Road " Shivapuri Enclave", situated at Boduppal village and G.P, Ghatkesar Mandal, Medchal – Malkajgiri Dist.

[By order of the Hon'ble court]
**Smt. SHILPA POLUPONGU**
**Advocate**
Ayodhya Nagar Road No.5
Near Janapriya Meerpet Balapur cross Roads Rangareddy District. Hyderabad.
Place : Hyderabad, Date : 24/12/2022
**[Counsel for Plaintiff]**



**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, 1st floor, Triveni complex, ABIDS AT HYDERABAD**
**O.A. No. 455 OF 2022**

**Union Bank Of Indin, (e-Andhra Bank) ...APPLICANT**
**AND**
**Mrs Heera Bai and another ...DEFENDANTS**
**To**
**1) Mrs Heera Bai, w/o Sardar Ranjeet Singh, Aged 80 years, #7-1-404/1, Opp Old Gurudwara, Ameerpet, Hyderabad-500016.**
**2) Mr Sardar Manjeet Singh. s/o Sardar Ranjeet Singh, Aged 58 years, #7-1-404/1, Opp Old Gurudwara, Ameerpet, Hyderabad-500016.**
**...Defendants**

Please take notice that the Applicant Bank filed above O.A. against you the defendant for recovery of **Rs.33,59,466/-**against the person and properties of the Defendant jointly and severally with further interest from the date of O.A. to till the date of realization. The O.A is posted to 10-02-2023 for your appearance. You are required to appear before the Hon'ble Tribunal on **10-02-2023** at 10-30 AM either personally or through Advocate, failing which the matter would be decided ex-parte.

**//BY ORDER OF THE REGISTRAR//**
**REGISTRAR**
**Debts Recovery Tribunal-2**
**Hyderabad**



**IN THE COURT OF HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD**
**O.S.No. 4679 OF 2022**

Between:
1. **Smt. Salveru Sujatha,** W/o. late. S.Raghu, Age: 54 Years, Occ: House Hold, R/o.H.No.22-2-163, Komatwadi, Dabberpura, CHARMINAR, HYDERABAD-24, T.S
2. **Smt. Harshitha Yadugani, |** D/o. late. S.Raghu, W/o.Praveen Kumar Yadugani, Age:32 Years, Occ: House Hold, R/o. Plot No.14, Gayathri Nagar, Bank Colony, Vanasthalipuram, Hayath Nagar Mandal, Ranga Reddy Dist, T.S
3. **Salveru Dhana Lakshmi,** D/o. late. S.Raghu, Age:28 Years, Occ: House Hold,
4. **Salveru Lavanya,** D/o.late.S.Raghu, Age:31 Years, Occ: House Hold, Both are R/o.H.No.22-2-163, Komatwadi, Dabberpura, CHARMINAR, HYDERABAD-24, T.S

**-- Plaintiff No.1 to 4**

**NOTICE TO All CONCERNED**

Please take notice that the above suit is filed by the plaintiffs to declare them as the legal hairs of late.Salveru Raghu, S/o.S.Venkajee and the same is posted to 05-01-2023 for appearance before the court if anybody have any objections. Therefore, all concerned are directed to appear in person or through an advocate in the above said court and file their objections if any on 05-01-2023 at 10.30 A.M, otherwise, the matter will be decided in accordance with law.

(By order of the Court)
**MOSHE MARPU,**
**ADVOCATES**
Plot No.85 (West), Road No.6, Sri Veeranjaneya Colony, Vanastalipuram, Hyderabad-70
**(Counsel for the Plaintiff No.1 to 4)**
**Place: Hyderabad, Date: 07-12-2022**



**IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT::IBRAHIMPATNAM**
**O.S.No. 331 OF 2021**

BETWEEN:
**Pramod Chabria ...Plaintiffs**
And
**ChintalaYadi Reddy & others ...Defendants**
To
**Yara Ganesh** S/o. Y. Yadaiah, Aged about 33 years, Occ: Business, R/o. Plot No.184, Sri Ayodhaya Ramanagar Colony, Hastinapuram North, R.R.District.
**...Defendant No.4**

Please take Notice that, the above said Plaintiff have filed the Suit for perpetual injunction in respect of suit schedule property against you and others and the said suit is posted on 20-01-2023 for your appearance at 10.30 a.m. on the above said court as such please make it convenient to attend either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte.

//BY ORDER OF THE COURT//
**(D. VENKAT REDDY)**
**Advocate**
H.No.11-8-157/A, Road No.9, Kranthi Nagar, Kothapet, Hyderabad. **Cell: 99480 97075.**



**IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT::IBRAHIMPATNAM**
**O.S.No. 237 OF 2021**

BETWEEN:
**Pakeer Sharadamma & another ...Plaintiffs**
And
**Uppari Muthyalu & others ...Defendants**
To
**Pakeer Hyma** D/o Late Pochaiah, Aged about 35 years, Occ: Agriculture, R/o Rachuloor Village, Kandukur Mandal, R.R.District.
**...Defendant No.2**

Please take Notice that, the above said Plaintiff have filed the Suit for partition and separate possession in respect of suit schedule property against you and others and the said suit is posted on 19-01-2023 for your appearance at 10.30 a.m. on the above said court as such please make it convenient to attend either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte.

//BY ORDER OF THE COURT//
**(D. VENKAT REDDY)**
**Advocate**
H.No.11-8-157/A, Road No.9, Kranthi Nagar, Kothapet, Hyderabad. **Cell: 99480 97075.**

## నియోజకవర్గంలో వేగవంతంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే బలాల



అజంపురలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బలాల, అబ్రార్ తదితరులు

**మలక్‌పేట, డిసెంబరు 26 ప్రభాతవార్త:** మలక్‌పేట నియోజకవర్గంలో వేగవంతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అజంపురలో నూతనంగా నిర్మిస్తున్న సిసిన రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ ఎంఐఎం నాయకుడు అబ్రార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. అదే విధంగా డివిజన్లఓని పలు ప్రాంతాల్లో పాదయాత్ర చేసి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చక్కటి ప్రణాళికలతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అలీం, అనాస్, ఖైసర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



చిలుకానగర్‌లో అయ్యప్ప మహాపడి పూజలో పాల్గొన్న మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, బన్నాల ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 26 ప్రభాతవార్త :** చిలుకానగర్ శివాలయంలో శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమృతరావు గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, గోపు సదానంద్ గురుస్వామి, బూర్గుల రమేష్‌గౌడ్, జెల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంల. బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి భక్తులకు ప్రభుత్వం తమ వంతు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా అయ్యప్ప స్వాములు అంగరంగ వైభవంగా పూజలుచేసుకోవడం అభినందనీయమన్నారు. భక్తి శ్రద్దలతో అయ్యప్ప పూజలు నిర్వహించి స్వామివారికి వేడుకలు చేసుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప కీర్తనలు ఆడిపాడారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొల్లూరి అంజయ్య, వెంకట్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, కె.జగన్, దాసరి కృష్ణ, పవన్, కె.శ్రీనివాస్‌రెడ్డి, నాంపల్లి చంద్రశేఖర్, నరసింహా, రామానుజం, మహుమూద్, నరేష్, శ్యామ్, బాలు పలువురు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఫణిగిరి కాలనీలో క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న చంద్రశేఖర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** చైతన్యపురి డివిజన్ ఫణిగిరికాలనీలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదర్శ ఫౌండేషన్‌లో బిఆర్ఎస్ నాయకుడు వెంకన్న కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో చైతన్యపురి డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆదర్శ ఫౌండేషన్ అనాథ పిల్లలు, నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. పిల్లలకు అక్కడే భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్‌రెడ్డి, కిషన్, సంతోష్‌యాదవ్, నజీర్, స్వామి, గణేష్, వెంకన్న, భాస్కర్, వీరబాబు, సైదులు, శేఖర్, రాజు, సాయి పాల్గొన్నారు.

## క్రిస్టియన్లకు వైఎస్ఆర్‌టిపి చేయూత



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కల్పన గాయత్రి తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 26 ప్రభాతవార్త :** క్రిస్టియన్ మైనార్టీల అభ్యున్నతికి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ చేయూత అందిస్తుందని వైఎస్ఆర్‌టిపి గ్రేటర్ మహిళా కోఆర్డినేటర్ కల్పన గాయత్రి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్ బీరప్ప గడ్డ చర్చిలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధికారంలోకి రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మహిళా నాయకురాలు నందిని, నాగేంద్రమ్మ, పాస్టర్ రాంబాబు, తండు భాస్కర్, గంగాదర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయాంజల్ సహకార సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సత్తయ్య తదితరులు

**తుర్కయాంజల్, డిసెంబరు 26 ప్రభాతవార్త:** తుర్కయాంజల్ రైతు సేవా సహకార సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సంఘం అధ్యక్షులు, డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రైతు బంధు అధ్యక్షులు సంఘ పాలకవర్గ సభ్యులు వంగేటి లక్ష్మారెడ్డి, పాలకవర్గ సభ్యులు సామ సంజీవరెడ్డి, కూతడి నర్సింగరావు,చాపల యాదగిరి, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణారెడ్డి, సామ సత్యనారాయణ రెడ్డి, సంఘ సీఈఓ వై.రాందాస్, సంఘ రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ : ఎమ్మెల్యే బేతి



లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 26 ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి పథకం నిరుపేదలకు ఒక వరంలాంటిదని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం హబ్సిగూడ క్యాంపు కార్యాలయంలో లబ్దిదారుడు చంద్రయ్యకు రూ.60వేల చెక్ అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సిఎం సహాయనిధి పథకం పేదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అర్హులైన పేదలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, గరిక సుధాకర్, మహేందర్‌రెడ్డి,మహిపాల్‌రెడ్డి, ముత్యంరెడ్డి, డా.బి.వి.చారి, రవీందర్‌రెడ్డి, గిరిబాబు, సంతోష్‌రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతీకాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి : లచ్చిరెడ్డి



కాలనీ సమస్యలు తెలుసుకుంటున్న లచ్చిరెడ్డి

**వనస్థలిపురం, డిసెంబరు 26 ప్రభాతవార్త:** పద్మావతీ కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. కాలనీలో సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు కోరడంతో సోమవారం కార్పొరేటర్ పద్మావతీ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు, పారిశుద్యనిర్వహణ తదితరసమస్యలను కాలనీవాసులు లచ్చిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దశలవారిగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కార దిశగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు రాజుగౌడ్, కిషన్, రామయ్య, సుభాష్, కిరణ్, సాయికుమార్, నాయకులు ముదుపు సందీప్‌రెడ్డి, మెట్టుపల్లి సంతోష్‌గౌడ్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని కెసిఆర్: శంకర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కొలన్ శంకర్‌రెడ్డి

**సరూర్‌నగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సిఎం కెసిఆర్ విఫలమయ్యారని రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి విమర్శించారు. బాలాపూర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను గుర్తించిన కెసిఆర్ దానిపై ప్రజల దృష్టిని మళ్ళించేందుకే టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్ పార్టీగా మార్చారని అన్నారు. గతంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో కెజిటు పిజి ఉచిత విద్య, రైతులకు రూ.లక్ష రుణ మాఫీ, పేదలకు డబుల బెడ్ రూం ఇళ్ళు, దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీలను నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టి మోసగిస్తున్న బిఆర్ఎస్‌కు ప్రజలే విఆర్ఎస్ ఇస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మచారి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపన కోసం సీపీఐ నిరంతర పోరాటం



హయత్‌నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

**హయత్‌నగర్, డిసెంబరు 26 ప్రభాతవార్త:** అసమానతలు లేని సమసమాజ స్థాపన కోసం సీపీఐ నిరంతర పోరాటం కొనసాగిస్తోందని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రాచారి అన్నారు. సీపీఐ 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ హయత్‌నగర్ మండల కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కుంట్లూర్, పెద్దఅంబర్‌పేట, రావినారాయణరెడ్డి కాలనీలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రాచారి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి సీపీఐ కార్మిక, కర్షక, విద్యార్థి, మహిళా, యువజన, నిరుద్యోగ సమస్యలపై ప్రభుత్వాలపై పోరాటం చేస్తోందన్నారు. బీజేపీ ప్రభుత్వం లౌకిక ప్రజాస్వామ్యాన్ని అంతమొందించి మతతత్వ దేశంగా మార్చే యత్నం చేస్తోందన్నారు. అధికారమే పరమావధిగా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రభుత్వ సంస్థలను కారుచౌకగా తన అనునయులకు అప్పచెబుతున్న వైనాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని త్వరలోనే బీజేపీకి తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. భవిష్యత్తులో యావత్‌భారతదేశం సీపీఐని విశ్వసించే రోజులు వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, నాయకులు వేణుగోపాలచారి, దాసరి నారాయణ, దాసరి ప్రసాద్, శ్రీదేవి, రమావత్ సక్రు, సరిత, సుభద్ర, వంశీవర్ధన్‌రెడ్డి, అరుణ్‌కుమార్‌గౌడ్, నగేష్, కృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

## బైరామల్‌గూడ చెరువు సుందరీకరణ ఆలస్యంపై కాంగ్రెస్ నాయకుల నిరసన



చెరువు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**సైదాబాద్, డిసెంబరు 26 ప్రభాతవార్త:** బైరామల్‌గూడ చెరువు సుందరీకరణ పనులు నత్తకు నడక నేర్పేలా ఉన్నాయని ఐఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్, ఎల్‌బినగర్ కాంగ్రెస్‌పార్టీ ఇంఛార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి, జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డిలు విమర్శించారు. బైరామల్‌గూడ చెరువు సుందరీకరణ పనుల్లో ఆలస్యాన్ని నిరసిస్తూ చంపాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎల్‌బినగర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చెరువును సందర్శించి నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడేళ్ల నుంచి చెరువు సుందరీకరణ పనులు జరుగుతున్నా ఇప్పటికీ పూర్తి కాకపోవడం సిగ్గు చేటన్నారు. చెరువు సుందరీకరణ పనులు నత్తకే నడకను నేర్పేలా రికార్డు సృష్టిస్తూ ఏడేళ్లుగా కొనసాగుతున్నాయని, దీనిపై ఎమ్మెల్యే స్పందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొక్కొండ సూర్య ప్రకాష్‌గుప్తా, సత్యనారాయ ణ, శశిధర్‌రెడ్డి, మల్లారపు శ్రీను, జైపాల్‌రెడ్డి, రమేష్, మతీన్, సునీల్, నారాయణ, సారయ్య, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో నైపుణ్యాన్ని వెలికితీయాలి : డిసిపి శంకర్



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ అప్పారావు

**మలక్‌పేట, డిసెంబరు 26 ప్రభాతవార్త:** విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయాలని డిసిపి శంకర్, జెఎన్‌టియు ప్రిన్సిపల్ జిఎన్.శ్రీనివాస్, పిఎం ఎస్ఐఎం జోనల్ మేనేజర్ జాహ్నవిలు పేర్కొన్నారు. దిల్‌సుక్‌నగర్ అవంతి పిజి కళాశాలలో పిఎం స్కిల్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన పోటలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రత, పట్టుదలతో చదువుకుంటే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చాన్నారు. విద్యార్థులకు టెక్నికల్, మేనేజ్‌మెంట్ స్కిల్స్ అవసరమని భవిష్యత్తు అంత టెక్నికల్‌పైనే ఆధారపడి ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అప్పారావు, విభాగాల అధిపతులు డాక్టర్ రేణుక, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆయలంలో కార్పొరేటర్ పన్నాల ప్రత్యేక పూజలు

**నాచారం, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** మల్లాపూర్ సూర్యనగర్ కాలనీలో గల శ్రీలక్ష్మి గణపతి అయ్యప్ప స్వామి ఆలయంలో స్థానిక కార్పోరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. వందలాది మంది స్వాములు పాల్గొని బిక్షచేశారు.అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిత్యాన్నదాన కార్యక్రమంలో కార్పోరేటర్ పన్నాల పాల్గొని స్వాములకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరికెల పద్మారెడ్డి, నర్సింహ్మారెడ్డి, పవన్, గోవింద్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

### హబ్సిగూడ రెడ్డి సంఘం ఆత్మీయ సమ్మేళనం

**ఉప్పల్, డిసెంబరు 26 ప్రభాతవార్త :** హబ్సిగూడ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో రెడ్డి సంఘం కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. రెడ్డి సంఘం అధ్యక్షుడు గాయ శ్రీధర్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు గూడూరు నరోత్తమ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడ్డం మధు సూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రెడ్డిలంతా ఐక్యంగా ఉండి తమ సమస్యలు సాధించుకోవాలన్నారు. హబ్సిగూడలో రెడ్డి సంఘంకోసం ప్రత్యేకంగా స్థలంకేటాయించే విషయం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం కోశాధికారి గడ్డం సుధాకర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు మనీష్‌రెడ్డి, ఉమేందర్‌రెడ్డి, సాయిరెడ్డి, సుగుణాకర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీధర్ రెడ్డి, నేతలు గరిక సుధాకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

### శివసాయిలో రమేశా శతక పుస్కకావిష్కరణ

**సరూర్‌నగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని శివసాయినగర్ కాలనీలోనున్న శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి సమేత శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో రమేశా శతకం పుస్తకావిష్కరణ ఘనంగా జరిగింది. రచయితన తిరుక్కోవళ్లూరు రమేష్ రచించిన కంద పద్య మాలిక అయిన ఈ శతక పుస్తకాన్ని ముఖ్య అతిథిగా హాజరైన ఆలయ కమిటీ ఛైర్మన్, ఆలయ స్థల దాత తీగల సుభాష్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్రహ్మశ్రీ చెరువు హరిశ్రీ పినాకపాణి శర్మ, ఎం.వెంకట కృష్ణ, జిల్లెల ప్రభాకర్‌రెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.

## పటేల్‌కుంట చెరువులో గుర్రపు డెక్క తొలగింపు : కార్పొరేటర్ శాంతిశేఖర్



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిశేఖర్

**నాచారం, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** నాచారం పటేల్‌కుంట చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను జిహెచ్ఎంసీ ఎంటమాలజీ సిబ్బందితో సోమవారం కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ తొలగింపజేశారు. ఈ చెరువులో ఎఫ్‌టీసీ యంత్రం పనిచేయకపోవడంతో హెచ్ఎంటీనగర్ చెరువులో ఉన్న ఎఫ్‌టిసీ యంత్రం ద్వార గుర్రెపు డెక్కలను తొలగింపజేశారు. అదేవిదంగా పటేల్ చెరువులో కొనసాగుతున్న భారి పైపులైన్ పనులను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, రాంచందర్, దాసరి కర్ణ, శ్రీరాంసత్యనారాయణ, కట్టబుచ్చన్న గౌడ్, మహేష్,విష్ణు, శివరాజు, భాను పర్షి, మధు, లడ్డు, అనిల్, ఎంటమాలజీ సూపర్‌వైజర్ నరసింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## బాలమణికంఠ ఆలయంలో ఘనంగా అయ్యప్ప పడి పూజ



పడి పూజకు హాజరైన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లిలోని శ్రీ బాల మణికంఠ అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం అయ్యప్ప స్వామి మహా పడి వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా హాజరైన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు నిమ్మల నరేందర్‌గౌడ్, మామిడిపల్లి కార్పొరేటర్లు యాతం పవన్ యాదవ్, సుక్క శివకుమార్, జిల్లెలగూడ కార్పొరేటర్ మద్ది సబితారాజశేఖర్‌రెడ్డి, గురుస్వాములు మద్ది జగదీశ్వర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, గోపాల్ యాదవ్‌లతో పాటు పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## అత్యధిక సార్లు రక్తదాన శిబిరాల నిర్వహణకు అవార్డు



జె.డి నుంచి అవార్డు అందుకుంటున్న సత్యనారాయణ

**హయత్‌నగర్, డిసెంబరు 26 ప్రభాతవార్త:** చిరంజీవి ఐ అండ్ బ్లడ్‌బ్యాంకు ఆధ్వర్యంలో అత్యధిక సార్లు రక్తదాన శిబిరాలను నిర్వహించినందుకు వాయిస్ గ్లోబల్ రెడియో చానల్ వారు చిరంజీవి యువత రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మోదెపు సత్యనారాయణ గౌడ్‌కు అవార్డును ప్రకటించారు. మాజీ ఐఏఎస్ అధికారి జె.డి. లక్ష్మినారాయణ ఆదివారం రాత్రి జుబ్లిహిల్స్‌లోని బ్లడ్‌బ్యాంకు కార్యాలయంలో ఆయనకు అవార్డును అందించారు. కార్యక్రమంలో చిరంజీవి సోదరి మాధవి, వేల్పుల వెంకటేష్, వేణుగోపాల్‌రెడ్డి, వెల్సన్‌బాబు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ ఘనంగా సిపిఐ ఆవిర్భావ వేడుకలు



సిపిఐ ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

**తుర్కయాంజల్, డిసెంబరు 26 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ చౌరస్తాలో పార్టీ కార్యకర్తలు సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య హాజరై మాట్లాడుతూ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేది ఎర్ర జెండానే అని అన్నారు. పేదలకు కూడు, గుడ్డ, ఇల్లు ప్రాథమిక అవసరాలు కల్పించాలని స్వతంత్ర పోరాటంలో కమ్యూనిస్ట్ పార్టీ డిమాండ్ చేసిందని గుర్తుచేసారు. బిజెపిఅధికారంలోకి వచ్చిన తర్వాత మతం పేరుతో ప్రజలను విడదీసి ప్రజల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శివకుమార్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ సిపిఐ కార్యదర్శి జి.క్రాంతికుమార్, సుందరమ్మ, భాస్కర్, సంరెడ్డి శేఖర్‌రెడ్డి, దుబ్బ యాదయ్య, ఆనంద్,కృష్ణ, దీప్ల, కోట్య నాయక్, గురువయ్య, వెంకటేష్, బుచ్చమ్మ, విజయ పాల్గొన్నారు.

## మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి : వెంకన్నగౌడ్



మొక్కను నాటుతున్న కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు

**నేరెడ్‌మెట్,డిసెంబర్ 26 ప్రభాతవార్త:** మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శ్రీ సాయినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మద్దెల వెంకన్నగౌడ్ పేర్కొన్నారు. అభయాంజనేయ స్వామి ఆలయ అవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్తా చెదారాన్ని కలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలసి తొలగించారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతంలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ పరిసర ప్రాంతం పూర్తిగా శుభ్రంగ ఉండాలని, భక్తి పారవశ్యంతో భక్తులు ఉండడానికి పరిసర ప్రాంతాల పరిశుభ్రత కూడా ఒక ముఖ్య కారణమన్నారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగరాజు, కార్యదర్శి బుగ్గ ఉపేందర్, ఉపాధ్యక్షులు రమేష్, వెంకటేష్ చారి, క్రిష్ణ, సహాయకార్యదర్శి శ్యామల వెంకటేష్, ధన్‌రాజ్, మరి కుక్కల బాల్‌రాజు, ప్రచార కార్యదర్శులు సోమేష్, రొయ్యల మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు 52 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి: గుడ్ల శ్రీనివాస్

**సరూర్‌నగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బిసిలకు రాజకీయంగా చట్టసభల్లో అదే విధంగా విద్య, ఉద్యోగాల్లో 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మహేశ్వరం నియోజకవర్గ బిఎస్‌పి అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బిసిలకు రిజర్వేషన్లు పెంచాలనే దానిపై బిఎస్‌పి మహిళా కన్వీనర్ ఇందుమతి కుమ్మరి ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ గణేష్ స్టేజి వద్ద సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ బిసిలకు 52శాతం రిజర్వేషన్లు పెంచేవరకు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బిఎస్‌పిలో చేరిన బాబూరావుకు కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు నడ్డి నర్సింహ, భాగ్యరాజ్, కృష్ణ, దాసరి కిరణ్, మధుమోహన్, నరేష్, జ్ఞానేశ్వర్, రవికిరణ్, సరిత, అనిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి: పారిజాత



సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పారిజాత

**సరూర్‌నగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో యాత్రను అందరు నాయకులు కలిసి కట్టుగా విజయవంతం చేయాలని టిపిసిసి కార్యదర్శి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కోరారు. నగరంలోని ఇందిరా భవన్‌లో రంగారెడ్డి డిసిసి ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ హాత్ సే హాత్ జోడో యాత్ర సన్నాహక సమావేశంలో ఆమె పాల్గొన్నారు. డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి అధ్యక్షతన మల్‌రెడ్డి రాంరెడ్డి తదితర పార్టీ అగ్రనేతలు పాల్గొన్న ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్ళి వారి విశ్వాసాన్ని చూరగొనాల్సిన అవసరం ఉందన్నారు. ఈ యాత్రను సద్వినియోగం చేసి పార్టీకి పేరు తేవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరూ అక్షరాస్యులు కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ అక్షరాస్యులు కావాలని ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురండివిజన్ రామకృష్ణాపురం కాలనీ రోడ్‌నెంబర్ 4లో సోమవారం సంక్షోభంలో బాల్యం బోధనా బాధ్యత సమాలోచన అనే కార్యక్రమం నిర్వహించారు. లైట్ సంస్థ స్కై స్పెషల్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకులు శాంతారావు, షామల దేవి, సుమిత్ర, అంకురమ్, అశోక్‌రెడ్డి, వెంకటేశం, అసిస్టెంట్ సెక్రటరీ అకాడమిక్స్ రాముగౌడ్, ఎస్.గిరి, జనని ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలలో డిపిఎస్ విద్యార్థినికి గోల్డ్ మెడల్



ఆర్చరీ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన అశ్రితారెడ్డి

**వనస్థలిపురం, డిసెంబరు 26 ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి గ్రామంలోని ఓ పాఠశాలలో బాలబాలికలకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలలో అండర్ 14 బాలికల విభాగంలో వనస్థలిపురం డిపిఎస్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థిని టి.అశ్రితా రెడ్డి గోల్డ్ మెడల్ సాధించింది. విజయవాడలో జనవరి 8, 9వ తేదీలలో జరుగనున్న జాతీయస్థాయి పోటీలకు అశితారెడ్డి ఎంపికైనట్లు డిపిఎస్ డైరెక్టర్ నవీన్‌రెడ్డి తెలిపారు. గోల్డ్ మెడల్ సాధించి పాఠశాలకు పేరు తెచ్చిన అశ్రితారెడ్డిని డిపిఎస్ సిబ్బంది అభినందించారు.

## వేగవంతంగా అభివృద్ధి పనులు : రంగా



పార్కును పరిశీలిస్తున్న కార్పొరేటర్ నరసింహాగుప్త

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** డివిజన్‌లో వేగవంతంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగా నరసింహగుప్తా పేర్కొన్నారు. ప్రభాత్‌నగర్‌లోని పార్కులో సోమవారం పార్కు చుట్టూ నూతన ఐమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశారు. పార్కులోని జిమ్ పరికరాలను కార్పొరేటర్ పరిశీలించారు. అదేవిధంగా పార్కులో ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య శిబిరంలో కార్పొరేటర్లు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు వినోద్‌కుమార్‌యాదవ్, రమణ, రమణ, రాజిరెడ్డి, సత్యనారాయణ, కాలనీ వాసులు, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ అధికారులు పాల్గొన్నారు.

## డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం : భాగ్యలక్ష్మి



సిసి రోడ్డు నిర్మాణాలను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, డిసెంబరు 26 ప్రభాతవార్త:** మూసారాంబాగ్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డిఇజన్‌లోని మూసారాంబాగ్‌వద్ద నూతన సిసి రోడ్డు నిర్మాణం, పెండిగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు డివిజన్‌లో కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడడం జరిగిందన్నారు. త్వరలో మరిన్ని పనులకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు ఆమె తెలిపారు.